కర్నూలు | నంద్యాల



వార్త



7 సెప్టెంబర్ , 2022 బుధవారం పేజీలు 4


# వైసీపీ ప్రభుత్వం చేతల ప్రభుత్వం..

## - చెప్పిందే చేస్తాం.. అభివృద్ధే మా అభిమతం : ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** నంద్యాల నియోజకవర్గ పరిదిలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి తెలుగు దేశం నాయకులకు దిక్కుతోచడం లేదని గత కొద్దిరోజులుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు కార్యక్రమంలో ప్రజల అధారాభిమానాలు, అప్యాయతలు, అభినందనలు చుస్తుంటే ప్రజలకు సేవచేయడంలో ఉన్న తృప్తి మరెక్కడా లేదని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజక వర్గ పరిధిలోని గోస్పాడు మండలం ఎం కృష్ణాపురంలో గడప గడప కార్యక్రమాన్ని సర్పంచ్ కోటిరెడ్డి అధ్వర్యంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి సమక్షంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పల్లెసీమలైన గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో నిధులు కేటాయించి అభివృద్ధిపదంలో నడిపిస్తుందన్నారు. గ్రామంలో రూ.1.40 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేశారు. గ్రామంలో రూ.80 లక్షలతో వైయస్ఆర్ ఆరోగ్య కేంద్రం, రైతుభరోసా కేంద్రం, గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేశారు. మనబడి నాడు నేడు కార్యక్రమంలో రూ.17 లక్షలతో పాఠశాల అభివృద్ధి చేశారు. రూ.43 లక్షలతో గ్రామంలోని సిసి రోడ్లు, కల్వర్టులు నిర్మించారు. గతంలో పాఠశాల వెళ్లాలంటే విద్యార్థులు వారి తల్లిదం డ్రులు ఎంతో ఇబ్బందులు పడేవారని ఇప్పుడు అపరిస్థితి లేదన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి మహిళల వస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి



తెలుసుకున్నారు. ఈఅభివృద్ధి కార్యక్రమాలను శంఖుస్థాపన చేశారు. ప్రజల నుంచి వస్తున్న విశేషస్పందన చూసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభంజనం వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుగుణశ్రీ, సోషల్‌మీడియా కో-అర్డినేటర్ పిపి మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షులు అర్థర్ సైమన్, వైసీపీ నాయకులు బెక్కెం రామ సుబ్బారెడ్డి, బెక్కెం నాగేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి ముక్కమళ్ల ప్రహ్లాదరెడ్డి,దేశం సుదాకర్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయ.. సబ్ రిజిస్టర్ ఎక్కడ..?



**కల్లూరు,సెప్టెంబర్,06,ప్రభాతవార్త :** కల్లూరు అర్బన్28వ వార్డు పందిపాడు గ్రామంలో సచివాలయ సబ్ రిజిస్టర్ ఎక్కడ అని గ్రామ ప్రజలు ఉన్నతాధికారులను బహిరంగంగా ప్రశ్నిస్తున్నాట్లు సమాచారం కర్నూలు నటికి కూత వేటు దూరంగా ఉన్న పందిపాడు గ్రామంలో సచివాలయ సబ్ రిజిస్టర్ లేకపోవడంపై గ్రామ ప్రజలు టౌన్‌లో భాగమైన ప్రభుత్వం కార్యాలయంలో అధికారులు లేక్పఓవడం బాధకరమైన విషయం అని చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం గ్రామాన్ని పైలట్ గ్రామంగా భూ సర్వే కు మొట్ట మొదటటా ప్రణాళిక మొదలు పెట్టేందుకు ఎన్నుకున్నారు. గతంలో ప్రస్తుత కలెక్టర్ మీటింగ్లో గ్రామ ప్రజలు రిజిస్ట్రేషన్లు మీ గ్రామంలోని నిర్వహించుకొవచ్చు అని ప్రభుత్వ మీటింగ్లో ప్రసంగించారు.అయాతే మొదట్లోనే కారాచరణ ముందుకు పోవలసిన గ్రామం మూడు నెలలు అయినా కూడా సచివాలయ సబ్ రిజిస్టర్ లేకపోవడం పై గ్రామ ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు.ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి పందిపాడు సచివాలయ సబ్ రిజిస్టర్ ను వెంటనే నియమించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# మండలంలో భారీ వర్షం..

- పంట పొలాల్లోకి చేరిన.. వర్షపునీరు
- దెబ్బతిన్న పంటలు
- నిలిచిపోయిన రాకపోకలు





**కౌతాళం, సెప్టెంబర్06, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంతో పాటు మండలంలోని బాపురం, అగసలదిన్నె, రౌడూరు తదితర గ్రామాల్లో గత సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున నాలుగు గంటల వరకు భారీ వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా 33 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షపు నీరు పంట పొలాల్లోకి చేరడంతో పంటలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. పత్తి 2348 హెక్టార్లు, వరి 570 హెక్టార్లు, మిరప 958 హెక్టార్లలో నష్టం వాటిల్లినటుల తెలిసింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అలాగే వంకలు, వాగులు పొంగి పొర్లాయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లు దెబ్బతిన్నాయి. అకాల వర్షం కారణంతో ఇటు ప్రజలకు, అటు రైతులకు తీవ్ర నష్టం వాటిలి ంది. సంబంధిత వ్యవసాయ అధికారులు స్పందించి పంట పొలాల్లో పర్యటించి నష్టనివేదికలను తయారు చేసి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. అలాగే దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు.

# దంపతుల ఆత్మహత్యాయత్నం..!

## - భర్త మృతి,భార్య పరిస్థితి విషమం



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో బట్టల వ్యాపారి రాముడు దంపతులు ఆత్మహత్యకు పాల్పడ నట్లు ఎస్ఐ పి.రామిరెడ్డి తెలిపారు.వ్యక్తిగత కారణాల వల్ల వా ్యపారి దంపతులు పట్టణశివార్లలో సోమవారం రాత్రి 10గంటల సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనలో రాముడు(56) మృతి చెందగా ఆయన భార్య సుభద్రమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు.మృతుడు రాముడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వ్యాపారంలో ఒడిదుడుకులే ఆత్మహత్యకు కారణంగా తెలుస్తుంది.బనగానపల్లె పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# హెడ్‌రెగ్యులేటర్ గేట్ల నిర్వాహణ లోపం.. పెను శాపం

## - రోప్ తెగి కిందకు జారిన పదవ గేటు
## - మిగిలిన గేట్లు అదే పరిస్థితి..







**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 6, ప్రభాతవార్త :** రాయలసీమకు మఖద్వారంగా వున్న పోతిరెడ్డి హెడ్‌రెగ్యూలేటర్ పర్యవేక్షణ లోపం, గేట్ల మరమ్మత్తులు సరిగా లేకపోవడంతో పెనుప్రమాదం పొంచివుంది. దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి హాయంలో 4 గేట్లతో వున్న పాతహెడ్ రెగ్యూలేటర్ సమీపంలో సూమారు రూ 357 కోట్ల వ్యయంలో 44 వేల క్యూసెక్కుల నీటి విడుదల చేసే సామర్థ్యం గల 10 గేట్లతో నూతన హెడ్‌రెగ్యూలేటర్‌ను నిర్మించారు. నూతన హెడ్ రెగ్యూలేటర్ నిర్మాణం పూరైన తరువాత 2010 సంవత్సరంలో కాంట్రాక్టర్ జలవనరుల శాఖాధికారులకు అప్పగించారు. అప్పటి నుంచి హెడ్‌రెగ్యూలేటర్ నిర్వాహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఏటా నీటి విడుదల సమయంలో గేట్లు మోరాయించడం, లీకేజీలు కావటం జరుగుతున్నాయి. హెడ్‌రేగ్యూలేటర్ వద్ద ఏటా గేట్లు, ఇతర పరికరాలకు గ్రీజు పూయడం, లూబ్రికేషన్ తదితర పనులు చేయాల్సి వుంది. రోలర్స్, తీగల మర్మత్తులు ,లీకేజీలు ఇతర సామాగ్రి మార్పులు తదితర పనులు నామమాత్రం చేసి అధికారులు చేతులు దులుపుకోవడం అనవాయితీగా మారింది. ప్రభుత్వం ఏటా వీటి మర్మత్తుల కోసం రూ. 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తుంది.అయితే...

2లో

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య..



**క్రిష్ణగిరి, సెప్టెంబర్6,ప్రభాతవార్త :** మండల పరిదిలోని లాలుమానుపల్లె గ్రామానికి చెందిన రైతు పురుషోత్తంరెడ్డి(46) అప్పుల భాధ తాళలేక మంగళ వారం ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు తనకున్న 7ఎకరాల పొలంలో వేరుశనగ,పత్తి,కంది,ఆముదం తదితర పంటలను సాగు చేసేవాడని గత రెండు సంవత్సరాల క్రితం నుంచి వ్యవసాయంలో వరుసగా నష్టాలు రావడంతో అలాగే తనకున్న ఇద్దరు కూతుళ్లకు కూడ వివాహం జరిపించారు. దీంతో పంటల్లో నష్టాలు కుటుంబఖర్చులు పెరిగి సుమారు 50లక్షలు మేర అప్పులు అయినాయి.అప్పులు తీరే మార్గం కనిపించక పోవడంతో దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరిపోసుకొని మరణించినాడు.భార్య భాగ్యలక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తండ్రిని హతమార్చిన కొడుకు..



**అవుకు,సెప్టెంబర్6,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన నాగశేఖర్ అనే వ్యక్తి తన తండ్రి అయిన మంగలి శివరాముడు(58)ను హతమార్చాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోమవారం రాత్రి 9.30గంటలకు నాగశేఖర్ తన తండ్రిని కట్టెతో కొట్టి చంపాడని తెలియజేశారు. ఈ విషయాన్ని గ్రహించిన సా ్థనికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడికి చేరగానే మంగలి శివరాముడు మృతి చెందడం జరిగిందన్నారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్‌చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినటు ్ల ఎస్ఐ జగదీశ్వరరెడ్డి తెలిపారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**పత్తికొండ,సెప్టెంబర్6,ప్రభాతవార్త:** పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామంలో బొజ్జన రైతు పొలంలో సాగుచేసిన క్యాలీఫ్లవర్ పంటను శాస్త్రవేత్తలు ఠాగూర్,అనిల్‌లు మంగళవారం పరిశీలించారు. గతంలో క్యాలీఫ్లవర్ దెబ్బతిని ఆపంటను పరిశీలించి రైతులతో శాస్త్రవేత్తలతో ముఖాముఖి మాట్లాడడం జరిగింది.రైతులకు పంటల గురించి విశ్లేషించడం జరిగింది. శాస్త్రవేత్తల వెంట పత్తికొండ అగ్రికల్చర్ అధికారి వెంకట్రాముడు,ఏఈవోలు పాల్గొన్నారు.



# ప్రతిపేదేవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి



**మహానంది, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** జగనన్న ప్రభుత్వంలో ప్రతిపేదవానికి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో మహానంది మండలం బొల్లవరం గ్రామంలో కొనసాగింది. గ్రామలో వచ్చిన ఎమ్మెల్యేకు పూలబొకేలతో వైసీపీ నాయకులు బండి రమణయ్య, బండి శ్రీనులు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనసా ్వగతం పలికారు. అనంతరం గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బొల్లవరం గ్రామంలో సుమారు 1040 రేషన్‌కార్డుదారులుంటే సుమారు 957 మందికి ఈగ్రామంలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. ప్రతిపేదవాడికి సంక్షేమపథకాలు అందుతూన్నా యన్నది వాస్తవమన్నారు. చంద్రబాబునాయుడు ఏ గ్రామంలో కూడ పేదవారికి పథకాలు అందడం లేదని అవాస్తవ అరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం పుస్తకాల్లో ప్రచురించి మోసం చేస్తున్నారని ఇటీవల కాలంలో టిడిపి నేతలు మాట్లడడం హాస్యస్పదంగా ఉందని తెలిపారు. జగనన్న పాలనలో సుమారు మూడున్నర సంవత ్సరాల పాటు ప్రజలందరికి సంక్షేమపథకాలు అందుతున్నాయని వారే స్వయంగా గడప గడపకు వెళ్తుంటే చెబుతున్నారని ఆయన తెలిపారు. మాకుటుంబాలు కూడ అర్థికంగా ముందుకు వచ్చాయని ప్రజలు తెలపడం జరిగిందన్నారు. గడప గడపకు వెళ్తుంటే ప్రజలమోహాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, ప్రజల నుంచి ప్రభుత్వానికి బ్రహ్మాండగా అదరణ లభిస్తుందని తెలిపారు. ఏముఖ్యమంత్రి చేయని పని జగన్‌చేస్తున్నారని అభివృద్ధిని చూసి ఓర్వలేక టిడిపి నేతలు మాపై బురదజల్లె ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రోడ్లు,పంట పొలాలకు దారులు అడుగుతున్నారని వాటికి ప్రాధాన్యం కల్పించి త్వరలోనే కొత్తరోడ్లు వేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ అధ్వర్యంలో 175 సీట్లు గెలిచి మరలా అధికారంలోకి వస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిలా ్ప భువనేశ్వర్‌రెడ్డి మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డి, గోపవరం పుల్లయ్యయాదవ్, ఎంపిడిఓ శివనాగజ్యోతి, డిప్యూటి తహాశీల్దార్ నారాయణరెడ్డి,సిఐ రవీంద్ర, ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి, వైసీపీ నాయకులు, అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శనగల బసవన్నస్వామికి.. విశేష పూజ

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్06, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయం సంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతి సౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖ శాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



**ఆదోనిలీగల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి పేదోడికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలను అందించడమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సాయిప్రసాదరెడ్డి పేర్కొన్నారు. నవరత్నాల్లో భాగంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరవ చేర్చేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పథకాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. మంగళవారం స్థానిక శివశంకర్‌నగర్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రెవెన్యూ, వార్డు సచివాలయాల అధికారులు, వాలంటీర్లు గడపగడపకు తిరిగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే చెప్పాలని ప్రజలను అడిగారు. తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని చెప్పారు. ప్రభుత్వం పేదల సంక్షేమం అహర్నిశలు శ్రమిస్తోందని, అమ్మ ఒడి, కాపు నేస్తం, వైఎస్సార్ దీవెన, పింఛన్‌ల పెంపు, జగన్న కాలనీల ఏర్పాటు, సచివాలయం, వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు తదితర పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఆదోని పట్టణ అధ్యక్షుడు బి.దేవా, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, సీనియర్ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, మురళీరెడ్డి, వార్డు ఇన్‌చార్జి, కౌన్సిలర్ చలపతి, చిన్న, నల్లారెడ్డి, దానం వీరన్న, శీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలక్షేత్రపాలకుడికి ప్రధోషకాల అభిషేకం


పూజలందుకున్న బయలువీరభద్రస్వామి

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్06,ప్రభాతవార్త :** శ్రీగిరి క్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళ వారంనాడు సాయంకాలం శ్రీశైలే క్షత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామి వారికి విశేషపూజలను జరి పించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమా వాస్యరో జులలో బయలువీ రభద్రస్వామి వారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమ సంప్రదా యాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపా లకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటు వంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటా రు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు,దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాల తోనూ,బిల్వోదకం,గందోధకం,పుష్పోదకం,శుద్దజలాలతో స్వామివారి కి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## విద్యార్థుల బస్సులను సమయపాలనకు నడపాలి

**ఆదోని,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** విద్యార్థి బస్సులను సమయ పాలనకు నడపాలని పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి కె సోమశేఖర్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు దస్తగిరి,బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వినర్ రమేష్‌లు డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు,ఏఐఎస్ఎఫ్,బిడిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో పెద్దకడుబూరు మండల విద్యార్థులు పెద్దఎత్తున రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పెద్దకడుబూరు మండల విద్యార్థులు బస్సులు సమయపాలనకు నడపాలని పలుమార్లు విన్నవించినా నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 75శాతం హాజరు శాతం ఉంటేనే అమ్మఒడి,విద్యాదీవెన,వసతిదీవెనకు అర్హులని ప్రకటించారని కావున తక్షణమే విద్యార్థుల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరేష్,యోహాన్ ,యుగంధర్,పవన్, మల్లి,సురేష్,విగ్నేష్,ప్రతాప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జెసీ అదేశాల మేరకు పొలం పరిశీలించిన అత్మకూరు అర్డీఓ


రైతు సమస్యను అర్‌డిఓకు వివరిస్తున్న దృశ్యం(పిజిడిఎల్

**పగిడ్యాల, సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** పగిడ్యాల పొలిమేరలో ఉన్న రాయపు వెంకట్రామిరెడ్డి పొలం మంగళవారం అత్మకూరు అర్డీఓ దాసు, డిఇ కేశవయ్య పరిశీలించారు. మల్యాల ఎత్తిపోతల పథకం కింద ఏర్పాటు చేసిన పైపులైన్ లీకేజీవల్ల పొలంలో సాగుచేసినపంట నష్టం జరుగుతుందనీ, కావున సమస్యను పరిష్కరిం చాలనీ నంద్యాలలో సోమవారం స్పందన కార్యక్రమంలో రైతు రాయపు వెంకట్రామిరెడ్డి ఫిర్యాదు చేశారు. జాయింట్ కలెక్టర్ మౌర్య అదే శాలమేరకు అత్మకూరు అర్డీఓ, డిఇ కేశవయ్యలు పొలంలోవేసిన పైపులైన్‌ను పరిశీలించా రు.పైపులైన్ లీకేజి సమస్యను గురించి రైతు కమిటీ చైర్మెన్ పల్లె సత్యనారాయణరెడ్డిని అర్డీఓ వివరణ కోరారు. నష్టపోయిన పంటకు సంబంధించిన నష్టపరిహారం చెల్లిస్తామనీ లీకేజీ అవుతున్న పైపులైన్ మరమ్మత్తు చేపడతామనీ సమాధానం ఇచ్చారు. తాత్కాలికంగా సమస్యను పరిష్కరించడం కాదనీ దీర్ఘకాలికంగా పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలనీ అర్డీఓను రైతు రాయపు వెంకట్రామిరెడ్డి కోరారు. పైపులైన్ లీకేజీ మరమ్మతుల కోసం రూ. 8లక్షల నివేదికను తయారు చేసిపై అధికారులకు పంపుతామనీ, నిదులు రాగానే పైపులైన్ లీకేజి మరమ్మత్తుపనులు చేపడతామనీ అర్డీఓ, డిఇ తెలిపారు. రైతు కమిటీల ద్వారా కారుకు ఒక ఎకరాకు రూ.500లు నుంచి 1000లు రైతుల నుంచి వసూలు చేసిమరమ్మత్తులు చేపట్టాలనీ రైతు కమిటీకి సూచించారు. మల్యాల ఎత్తిపోతల పథక ం -1, కింద నాగటూరు 1000ఎకరాలు, కొణిదేల 370, పగిడ్యాల 930, లక్ష్మాపురం 2000, మండ్లెం 600ఎకరాలు మొత్తం 4900ఎకరాలు అయకట్టువుంది. పైపులైన్ లీకేజీలు అయినట్లైతే మరమ్మత్తులు చేపట్టవలసిన బాధ్యత రైతు కమిటీకేవుంటుంది. 10డీసీలకు కలిసి ఒక లష్కర్‌ను, అదేవిధంగా 60డీసీలు ఉన్నాయి కావున 6మంది లష్కర్లను నియమించుకుని నీటి యజమాన్యపద్దతుల పాటిస్తూనీటిని అదాయేసుకుని అయకట్టురైతులు అభివృద్ధి చెందాలనీ డిఇ రైతులకు సూచించారు. ఎపిడిసి పథకాలను సమర్ధవంతంగా నిర్వహించుకోవాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఇ షబ్బీర్, టిఏ సాంబశివుడు, రైతు కమిటీ చైర్మెన్ పల్లె సత్యనారాయణరెడ్డి, రైతులు రాయపు వెంకట్రామిరెడ్డి, దామోదరరెడ్డి, భాస్కరరెడ్డి, శ్రీనివాసరెడ్డి,అదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇచ్చిన భూములను చూపండి..


రిలే నిరాహార దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్

**మిడుతూరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** మండలంలోని అలగనూరు గ్రామ పరిధిలో పేదలకు ఇచ్చిన భూములను వెంటనే చూపాలని టి.డి.పి. మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి అన్నారు. స్తానిక తహాసిల్దార్ కార్యాలయం ఎదురుగా మంగళవారం సిపియం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రెండవ రోజు దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా సి.పి.యం.మండల కన్వీనర్ ఓబులేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాతా మాట్లాడుతు మిడుతూరుకు చెందిన ఎస్సీ, బీసి లకు 1996 సంవత్సరంలో అలగనూరు గ్రామ పరిధిలో పట్టాలు మంజూరు చేసి 2009లో పాసు పుస్తకాలు పంపిణి చేసి ఇంత వరకు లబ్దిదా రులకు భూములు చూపించలేద న్నారు. రెవెనూయ అధికారులు లబ్దిదారు లకు పొలాలు చూపించ డంలో నిర్లక్ష్యం వహిస్తూన్నారని వెంటనే వారికి పొలాలు చూపించాలని, లేదంటే త్వరలో తహాసిల్దార్ కార్యాలయాన్ని ధిగ్భంధం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సి.పి. యం.నాయకులు బాస్కర్‌రెడ్డి, పక్కీర్‌సాహెబ్, బెస్తరాజు,రంగమ్మ, కర్ణ,గంధం పుశేన్,లింగస్వామి, సుధర్శనం, మద్దిలేటి,బొజ్జన్న,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెత్తసంపద నిర్మాణం కోసం స్థల పరిశీలన


చెత్తసంపద నిర్మాణానికి స్థలం పరిశీలిస్తున్న అధికారులు

**చిప్పగిరి,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో చెత్త సంపద కేంద్రం నిర్మించుటకు మంగళవారం సర్పంచ్ ప్రేమ్‌కుమార్,పంచాయతీ కార్యదర్శి బాలన్నల ఆద్వర్యంలో ఈఓఆర్‌డి సంజన్న స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సచివాలయ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సచివాలయ అధికారుల పనితీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చెత్తసంపద కేంద్రం నిర్మాణమునకు స్థలం పరిశీలించామని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకుని నిర్మాణం చేపడతామన్నారు. సచివాలయ అధికారులు సమయానికి వచ్చి విధులు నిర్వర్తించాలని కోరారు. సచివాలయానికి వచ్చే దరఖాస్తులను పరిష్కరించుకునేలా చూసుకోవాలన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి,వైసిపి నాయకులు మోహన్,సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం - మండల కన్వినర్ అశోక్ యాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వినర్ అశోక్‌యాదవ్

**ఆలూరు,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వం మూడేళ్లలో చేసిన వైఫల్యాలను ఎండగడతామని తెదేపా మండల కన్వినర్ అశోక్ యాదవ్,తాలుక నాయకులు రఘుప్రసాద్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం మద్యాహ్నం 3గంటలకు నియోజకవర్గ ఇంచార్జ్ సుజాతమ్మ ఆద్వర్యంలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భీమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పరిచయం కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెదేపా నాయకులు,కార్యకర్తలు అధైర్యపడొద్దన్నారు. రానున్న ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి,తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు రాష్ట్ర ప్రజలు కంకణం కట్టుకున్నారన్నారు. అలాగే పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో జరుగనున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని 6మండలాల కన్వినర్లు,జిల్లా,రాష్ట్ర కమిటీ,తెలుగు యువత సీనియర్ నాయకులు,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు,పట్టభద్రులు తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా వాణిజ్య సెల్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ,ఎస్‌సి సెల్ జిల్లా నాయకులు నరసప్ప,టిఎన్‌టియుసి జిల్లా నాయకులు నాగరాజు,పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్,మాజీ ఎంపిటిసి భాస్కర్,తెదేపా నాయకులు గూళ్యం రామాంజనేయులు,హనుమప్ప,కోట్ల యూత్ రాముయాదవ్ తదితరులున్నారు.

## గర్బవతులు,బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి కృష్ణప్రసాద్

**దేవనకొండ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్బవతులు,బాలింతలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని వైద్యాధికారి కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మండల వైద్యాధికారి కృష్ణప్రసాద్,డైరెక్ట్ కమ్యూనిటీ మొబలైజర్ ప్రసాద్,సిహెచ్ఓ భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ గృహ సందర్శనంలో గర్బవతులు,బాలింతలకు సంబంధించి తీసుకోవాల్సి న జాగ్రత్తలపై వివరించినట్లు తెలిపారు. హైరిస్ క్ గర్బవతుల విషయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు,పోషకాహార లోపంతో ఉన్న పిల్లలు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు,ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు,ఆశాలు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులు రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలి


నియామక పత్రాలు అందుకుంటున్న తులసమ్మ

**దేవనకొండ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని నాయీబ్రాహ్మణులు రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలని నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్లయ్య,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు తులసమ్మలు అన్నారు. ఈ నెల 5వ తేదీన కర్నూలు జిల్లా సర్వసభ్య సమావేశంలో ఏపి రాష్ట్ర నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు,చైర్మన్ సిద్దవటం యానాదయ్య ఆద్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎం పుల్లయ్య,రాష్ట్ర మహిళా నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షురాలుగా తులసమ్మలకు జిల్లా అధ్యక్షుడు ఎం ధనవిజయుడు ఆద్వర్యంలో నియామకపత్రాలు,సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నోపా అధ్యక్షుడు డా నవీన్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదరి ్శ ఎం మద్దిలేటి,పోలీస్ వెంకటస్వామి,దేవనకొండ నాయీబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఎం నడిపి రంగస్వామి,ఎం రాఘవేంద్ర,ఎం అనిల్,తెర్నేకల్ నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఎం రంగస్వామి,శ్రీనివాసులు,జయరాముడులు పాల్గొన్నారు.

## అన్నా నా బిడ్డను అశీర్వదించండి

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** అన్నా నా బిడ్డ మీ అంత అవ్వాలని అశీర్వదించండి ప్లీజ్ అంటు ఓ చెల్లి తన బిడ్డను యంయల్ఎకు అందించింది.మంగళవారము గడప గడపకు మన ప్రభుత్వం కార్యర్క్రమంలో బాగంగా యంయల్ఎ కాటసానిరామిరెడ్డి పట్టణంలోని సాయినగరు బాబా నగరులో గడప గడపలో పాల్గొన్నారు.న ఈసందర్బముగా బాబా నగరులో కాటసాని కుటుంబముపై ఉన్న వీరాబిమానముతో నెల కూడా నిండని తన చంటి బిడ్డ యంయల్ఎ చేతిలో పెట్టి అన్నా నాబిడ్డను అశీర్వదించండి అనడముతో కాటసాని అ బిడ్డను తన చేతులోకి తీసుకుని ముద్దా డి అశీర్వవించడము అందరని అకట్టుకుంది.


చంటిబిడ్డను ఎత్తుకున్న కాటసాని

## ప్రతి రోజు కోర్టులో ఫ్రీ లీగల్ లోకాదాలత్ జరుగుతుంది


సమావేశంలో మాట్లాడుతున్న జడ్జీ

**నందికొట్కూరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** స్తానిక కోర్టులలో ప్రతి రోజు ఫ్రీ లీగల్ లోకాదాలత్ జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జీ పి.రాజారామ్ తెలిపారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ జాతీయ మెగా లోకాదాలత్‌లో బాగంగా సీనియర్ సివిల్ జడ్జీ లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. మానిటరింగ్ కమిటీ గురించి లీగల్ ఐడ్ గురించి ప్యానల్ లాయర్లను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు నవంబర్ 12న జరిగే జాతీయ మెగా లోకాదాలత్‌లో అన్ని రకాల కేసులను సివిల్,క్రిమినల్ కేసులు పరిష్కారించుకోవచ్చునని దీనిపై ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్యానల్ లాయర్లు బాస్కర్, జే.వెంకటరమణ, కె.రాజశేఖర్‌రావు,పి.శ్రీనువాసులు పాల్గొన్నారు.

## 'పొలాలిచ్చిన రైతులకు న్యాయం చేయాలి- సిపిఐ'


నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులు, కాంట్రాక్టు ఉద్యోగులు

**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల పరిధిలో నూతనంగా నిర్మితమైన రామ్‌కో సిమెంటు పరిశ్రమకు భూమిలిచ్చిన రైతు కుటుంబాలకు న్యాయం చేయకపోతే సిపిఐ పార్టీ పోరాటంఉదృతం చేస్తుందని సిపిఐ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలకృష్ణ హెచ్చరించారు. ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలంటూ రామ్‌కో వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను సిపిఐ నాయకులు కలిసి సంఘీభావం ప్రకటించారు. సర్వం కోల్పోయిన రైతు కుటుంబాలకు న్యాయం చేయకపోతే, ఇంకెవరికి న్యాయం చేస్తారంటూ వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామక్రిష్ణ, కాంట్రాక్టు ఉద్యోగులు నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్లోకా పాఠశాలలో వ్యక్తిత్వ వికాసంపై శిక్షణా తరగతులు


బహుమతులు అందుకుంటున్న శ్లోకా విద్యార్థులు

**నందికొట్కూరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ కళాశాల మరియు శ్లోకా స్కూల్ నందు అశ్వ గ్రూప్ వారి ప్రాజెక్ట్ అర్జున్ సంస్థ 14వ వార్షికోత్సవంలో బాగంగా 5,6, తేదీలలో విద్యార్థులకు పలు వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు అచార్య వి.వెంకట్,ఇంటిగ్రేటెడ్ థెరపిస్ట్, హిప్నోథెరపిస్ట్, యోగిక్ యంగ్‌స్టర్స్ అండ్ లివ్ యువర్ డ్రీమ్స్ రచయిత మాట్లాడుతు వ్యక్తిత్వ వికాస తరగతులు పిల్లలకు ఎంతో అవసరమని, గత 15 ఏళ్ళుగా ఇటువంటి శిక్షనా తరగతులు నిర్వహిస్తున్నామని,పిల్లల కోసం జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంమరియు మానసిక చైతన్యం పట్ల అవగామాన కల్పించి వాటిన మన దైనందిన జీవితంలో అమలు చేయడం ఎంత ముఖయమో ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి మరియు గ్రామస్థాయిలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ యువత అభివృద్ధి చేయ సంకల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్.ఎస్.ఎఫ్.నాగేంద్ర, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని గొర్రెల కాపరి,గొర్రెలు

**ఆదోని రూరల్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** గుర్తుతెలియని వాహనం ఢీకొని గొర్రెల కాపరి,ఐదు గొర్రెలు మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు మండల పరిధిలోని అరెకల్ గ్రామ సమీపంలో ఉన్న గురుకుల పాఠశాల వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో గొర్రెల కాపరి రాఘవేంద్ర(40)తో పాటు ఐదు గొర్రెలు మృతిచెందాయి. వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రతి ఆటోడ్రైవర్‌కు లైసెన్సు తప్పనిసరి :- తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున


ఆటోడ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ మల్లికార్జున

**తుగ్గలి,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** ప్రతి ఆటోడ్రైవర్ లైసెన్సు తప్పనిసరిగా కలిగివుండాలని తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం ఎస్ఐ ఆటోడ్రైవర్లను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవరు కచ్చితంగా యూనిఫాం ధరించాలని, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. ఆటోలలో డెక్కులను తొలగించాలన్నారు. ఎక్కడబడితే అక్కడ ఆటోలను పార్కింగ్ చేయరాదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా తక్కువ అని డ్రైవర్లకు ఎస్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు మాధవస్వామి,నరసప్ప, పోలీసు సిబ్బంది హరిబాబు,షబ్బీర్,భాషలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు



గాత్రకచ్చేరిలో పాల్గొన్న కళాకారులు

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్06,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా)మంగళవారంనాడు ప్రవాస భారతీయులు విజయలక్ష్మి వారి బృందం,షార్జా(దుబాయ్)వారిచే గాత్రకచ్చేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో గణపతిం భజే,శివపాదం,భ్రమరాంబాష్టకం,శివపంచాక్షారి తదితర గీతాలకు విజయలక్ష్మి,శ్రీలలిత,చంద్రశేఖర్,నీలవేణి తదితరులు అలాపించారు.ఈ కార్యక్రమానికి వయోలిన్ సహకారాన్ని శ్రీరామ్ శ్రీనివాస్,మృదంగం టి.ఎన్.చైతన్య అందించారు. శ్రీసా ్వమిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## విస్తరణ అధికారిణి(సూపర్‌వైజర్) ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

**దేవనకొండ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖలో విస్తరణ అధికారిణి గ్రేడ్-2(సూపర్‌వైజర్)పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పత్తికొండ ఐసిడిఎస్ సిడిపిఓ సావిత్రి మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. అర్ములైన అంగన్‌వాడి కార్యకర్తలు,కాంట్రాక్టు సూపర్‌వైజర్లు అర్హత ధృవీకరణ పత్రాలతో ఈ నెల 11వ తేదీలోపు దరఖాస్తులు స్వీకరించబడతాయని 15వ తేదీ నుండి 17లోపు హాల్‌టికెట్లు అందచేస్తామని తెలియజేశారు.

